# గీత



అంగర వెంకట శివప్రసాదరావు

తను పేపరు చూస్తున్నాడు. తన కళ్లు వార్తలు చదువుతున్నాయి.
కాని....తన మనసు తన ఆధీనంలో లేదు।

మరెక్కడుంది!

"ఇండ్ల ప్లానులు అమ్మబడును."

ఇళ్ళు.... రెండు రకాలు.... సొంతిళ్లు అద్దిళ్ళు.... తనకి సొంతిళ్ళు లేదు. అద్దిల్లు మాత్రమేవుంది.

అద్దె.... ఏభై .... కాదు .... అది నా వయస్సు.... ఎవడు బతికేడు మూడేభై లు ఇంటద్దె మూడేభైలు మరి తన జీతం? మూడొందలు.... ముష్టి మూడొందలు.... ఇంటద్దె మాత్రం నూట ఏభై ....

ఇంటి యజమాని.... రాతి గొడవ.... రెండు నెల్ల అద్దె.... నెలాఖరు.... 25వ తారీఖు ..ఫస్టొస్తే మూడు నెల్ల అద్దె బాకీ.... పాపం పెరిగినట్టు....

అయిదు రోజుల్లో ఫస్టొస్తుంది.... పట్టుకు ఆపినా రాకమానదు. అయిదు.... తన సర్వీసు యింకా అయిదు సంవత్సరాలే వుంది.అయిదుగురు పిల్లలు పంచరత్నాలు.

తను చిన్నతనంలో కవిత్వంరాసేవాడు తనస్నేహితుల పెళ్లిళ్ళకి 'పంచరత్నాలు" రాసి బహూకరించేవాడు.

"పెళ్ళి" పెళ్లి చెయ్యాలి తన మూడో కూతురు 'గీత" పెళ్లి చెయ్యాలి. దాని గీత బాగులేదు. తన గీత బాగుంటే ఏడ్చిందనా? తండ్రికి కూతురేగా కాని అపరంజి బొమ్మ ....అందాల రెమ్మ .... మళ్ళీ కవిత్వం ఉబుకుతోంది.... ఏయ్! మనసూ! గొడవపెట్టకు... బీకామ్....

ఔను ... బీ.కామ్.... తనకొడుకు బీ. కామ్ గ్రాడ్యుయేట్....బ్యాంకులో ఉద్యోగం,.ఉద్యోగం వచ్చింవనే యిలుమార్చాడు మునుపైతే ముచ్చటగా ఒకటిన్నరగది, ముప్పైరూపాయలు.

తన కష్టాలకి బదిలీ లేకపోయినా తన కొడుక్కి బదిలీ, అదీ ప్రమోషన్‌మీద ఆ మాట వినేసరికి తనకి మూడు రోజులు నిద్రపట్టలేదు. కొడుకుని వొదిలి వుండలేనన్న బెంగతోకాదు భయంతో. హైద్రాబాద్ బదిలీ అక్కణ్ణించివాడు పైసా పంపించలేడు. ఇక్కడ సంసార చక్రం కాస్తయినా ముందుకు నడవదు.

అశోకా మూవీస్‌వారి 'సంసారచక్రం" నేడే విడుదల. "నీలగిరి కాఫీనే వాడండి"

'ఇదిగో కాఫీ తీసుకురా....'"

పొగలు సెగలుకక్కే కాఫీ వచ్చింది. నాలిక చురుమంది మరో 'సిప్' మొహం వెగటుగా మారిపోయింది.

"హైద్రాబాద్‌లో పంచదారరేషన్"

"పంచదార" ... కాఫీలో పంచదార తక్కువైంది. లేకపోతే అసలే వెయ్యలేదేమో.. ఏమో...!

"ఇదిగో కాస్త పంచదార..."

"అఁ... లేదూ..."

ఔను .... 'లేదు' ... చెంచాడు పంచదారలేని బతుకు తనదీ వో బతుకేనా వెధవబతుకు...

వెధవ... తన వెధవ కొడుకు.... కాదు కాదు తన కొడుకు వెధవ డబ్బు పంపలేనంటూ వుత్తరం రాస్తాడా?

"ఉత్తరం" గీతని చూడ్డానికి వచ్చిన

పెళ్లివారు, కాఫీ, టిఫెన్లు భోజనంలా మెక్కి అమ్మాయెలావుందని అడిగితే రాస్తామంటూ కడుపులు తడుముకుంటూ వెళ్ళారు.

"కడుపు" తన పెద్దమ్మాయి కడుపుతో వుంది, పురిటికి తీసుకెళ్ళమంటూ వియ్యంకుడు ఉత్తరం రాసాడు.

తన వియ్యంకుడికి రెండు పూట్లా మస్తుగా టిఫెన్ వుండాలి. లేకపోతే భోజనం అరగదు. అంతేకాకుండా ఆకలి కూడా వేస్తుందట.

"ఆకలి" తనకాకలి వేస్తుందిప్పుడు ఒకటి.... రెండు.... మూడు... తొమ్మిది. ఆఫీసుకి టైమైంది. ఆఫీసుకెళ్ళేముందు టిఫిను చెయ్యడం తనకి అలవాటు. హోటల్ టిఫిన్ తీసుకురావటం గీతకి అలవాటు

దాని అలవాటులో పెద్దగా పొరపాటు జరిగిందా? తన గ్రహపాటు కాక పోతే దానిదా పొరపాటు కల్లో కూడా అది పొరపాటు చెయ్యదే.

'కల' తనకోసారి కలవచ్చింది. అది మామూలు కల కాదు 'ఈస్ట్‌మన్ కలర్‌లో' తనకి లాటరీలో లక్ష రూపాయలు వచ్చినట్టు ఈ వెధవ ఉద్యోగం వదిలేసి చక్కగా బిజినెస్ పెట్టినట్టు ప్లిమత్తో, అంబాసిడరో కారుకొన్నట్టు ఆ కార్లో ఈ ఇరుకుసందులో ఈ గుమ్మం ముందు కారాపి లోపలికి వస్తుంటే చుట్టుప్రక్కల వెధవలు తొంగి తొంగి చూస్తుంటే "స్టాప్ లక్షాధికారివి. బిజినెస్ చేస్తున్నావ్. మంచి సొంత కారుంది. ఈ దిక్కుమాలిన యిరుకు సందులో మున్సిపాలిటీ మురికికాలువ ప్రక్కన వెలిసిపోయిన రంగు సున్నం మేడలో ఇంకా ఉంటున్నావా? డర్టీ డీప్ ఐ వోంట్ డీపిట్" అంటూ అర్థం తిరిగింది మనసు.

ఉంటే కలకి అర్థంలేదు. ఉంటే

Enjoy Once !

Phone : 22081

HOTEL SWAPNA BAR

11th Line, Arundelpet
GUNTUR - 2
Have a pleasure in Open Garden !

అదికలెలా అవుతుంది. నిజమవుతుంది.

"కల నిజమాయగా....కోరిక తీరెగా....

అమ్మా ఆకలేస్తోంది. కాస్త సద్దెన్నం వుంటే పెట్టించండమ్మా వీధిలో ముష్టి వాడి గోల.

మళ్ళీ నా ఆకలి గుర్తొచ్చింది.

"అమ్మాయ్ టిఫిన్ పట్రా టైమై పోతోంది" తన అరుపు వంటింట్లో సీతకి వినిపించేవుంటుంది, ఈపాటికి ఏవుప్మానో కలియబెడుతూ వుంటుంది.

వెళ్ళిన రబ్బరు బంతి తిరిగొచ్చేసింది. 'లేదు' ఏమిటిలేదు. ఉప్మాకి నూకలేదు. రొట్టెలకి పిండిలేదు. మరేముంటుంది? 'లేదన్న' పదం రెడీగావుంది.

తనది వెధవ బతుకు.

వేగిరం ఆఫీసుకి వెళ్ళకపోతే ఆ వెధవ దెబ్బలాడుతాడు....కాదు. ఏడుస్తాడు. తన సర్వీసంత వయసులేని వెధవ తనకి బాసా? పైగా చిన్నంతరం పెద్దంతరం లేకుండా తిడతాడు!

• • •

ఆఫీసు గడియారం 'ఆకలో' అంటూ నీరసంగా అరిచింది.

అవురావురుమంటూ తను డైనింగ్ హాల్లోకి పరిగెట్టాడు. డైనింగ్ టేబిల్ చూస్తుంటే కడుపునిండిపోతోంది. తన జన్మలో ఇలాంటి టేబిల్ కనీసం అందులో పదోవంతు ముక్కైనా కొనగలడా?

లేదు....కారణం తనది వెధవబతుకు.

ఈ వెధవింకా కారేజితేడేం? ఎవరా వెధవ? అప్పారావెధవ. ఎవరా అప్పారావు? ఆఫీసులో ప్యూను.

అదుగో వచ్చాడు వెధవ. తప్పు తప్పు అన్నపూర్ణేశ్వరుడు సాక్షాత్తు అన్నం తీసుకొస్తున్నాడు. వాణ్ణి 'వెధవ' అని తిడితే పట్టెడు మెతుకులు కూడా వుండవు.

ఎప్పుడూ ఇచ్చిన మెతుకులే తింటాడు.

*With best compliments :*

**Phone : 22330**

SRI VENKATARAMANA WINES

*WHOLESALE AND RETAIL WINE MERCHANTS*

Naaz Theatre Buildings, Kothapet

GUNTUR - 1

Wide-range of all varieties to your taste !

Please visit once !!

సీత కారేజీ ధగధగా తోమింది.

ఈ మొదటి గిన్నెవచ్చి చావదు, ఆఖరి గిన్నెలో అన్నం గిన్నె నొక్కి మకి పెట్టింది. తిమ్మని వాసన సాంబారు వాసన. అరవ సాంబారు. సుందరన్ సాంబారన్నం తింటున్నాడు వాసనకట్టడ్నించి ఆ వాసన తన కారేజీలోంచి కానవానికి కారణం నీళ్ళవారు వచ్చిపెసర పచ్చడే ప్రత్యక్ష సాక్ష్యం.

పోనీ పై గిన్నెలో ఏముందో!

'ఆశ' మనిషిని బతికిస్తుంది.

పైగిన్నె ఖాళీ ఏదో కాయితం వుంది, కొంపతీసి తన పెళ్లాం ప్రేమలేఖ రాయలేదుకదా?

"కారేజీలో ప్రేమలేఖ' చక్కటి సాంఘిక నవల.

ఉత్తరం:—

కందిపప్పు అయిపోయింది. కూర కొంటానికి డబ్బులులేవు.

సీతమ్మ.

ఇంటికెళ్లేటప్పుడు కాపీ పుస్తకం కొనాలి, ఆ చేత్తోటే వో పెద్దబాలశిక్ష.

ఆఖరికి యివాళ తనకి పచ్చడి మెతుకులే గతన్నమాట. వాడుకూడా పచ్చడి మెతుకులే తింటూవుంటాడు.

అదేమిటి! పచ్చడి అన్నం జుర్రేస్తున్నాడు. అది పచ్చడన్నం కాదు గంజి... గంజినీళ్ళు తాగుతున్నాడు. వాడు పచ్చడి మెతుకులకూడా నోచుకోలేదన్నమాట మరి వాడికి అసంతృప్తిలేదా?

చెయ్యెత్తి నాకు ంటున్నాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడు అభయహస్తం చూపిస్తూ గీతోపదేశం చేస్తున్నట్లనిపించింది.

అవును నా గీత బాగోలేదు. లేకపోతే నా ఒంపాల అపరంజి బొమ్మ 'గీత'కి పెళ్లికాకపోవడమేమిటి? చంచాడు పంచదారకి, ప్లేటుడు టిఫెన్‌కి ఆఖరికి కూరా అన్నంలేకుండా ఈ పచ్చడి మెతుకు లేవేంటి?

ఆ పచ్చడి మెతుకులుకూడా లేని వాళ్లెందరో!

పచ్చడి అన్నం కలుపుతూ అవ్వారావు వేపు చూసాడు. వాడి మొహంలో నిర్మలత్వం ఉట్టిపడుతోంది.

---

"మేము అద్దెకుంటున్న యిల్లు అన్ని వసతులతోనూ చాలా బాగుంది! అయితే యింటి ఓనర్ మాత్రమే బాడుగని 'ఓవర్'గా అడిగేస్తున్నాడు"

"అలాగా?"

"అవును! గతవారంరోజుల్లోనూ పదిసార్లయినా వచ్చి అడిగివుంటాడు వెధవ"